ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 22 నవంబరు, 2024 | పేజీలు : 6




మహిళలు ఆర్థికంగా ఎదగాలి : మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు

# ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి

## ఎంపి రఘువీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:**పట్టణంలోని ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎంపీ కుందూరు రఘు వీర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఏరియా ఆసు పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 డయాలసిస్ మిషన్లను ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డితో కలిసి ప్రారం భించి మాట్లాడారు. తన ఎంపీ నిధులతో ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. పార్లమెంట్ సమావేశాలు పూర్తవ గానే ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. మిర్యా లగూడలో పరిశ్రమలు అధికంగా ఉన్నందున ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటుకు కృషి చేస్తాన న్నారు. అదే విధంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తుతం ఉన్న డయాలసిస్ మిషన్లు సరిపోకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహాను కోరిన వెంటనే నూతనంగా ఐదు డయాలసిస్ మిషన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో దాతల సహకారంతో ఏరియా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి జిల్లా ఆసుపత్రికి ధీటుగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# కనపడని అంగన్‌వాడీ టీచర్




**ప్రజాపక్షం/అనంతగిరి:** మూడు నెలలు గడుస్తున్నా అంగన్‌వాడీ టీచర్ పాఠశాలకు హాజరుకాని స్థితిలో అనంతగిరి మండలం పరిధిలోని గొల్‌తండా గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్3లో చోటు చేసు కుంది. మూడు నెలలు గడుస్తున్నా స్థానిక అం గన్‌వాడీ టీచర్ విధులకు హాజరుకాకపో వడంతో స్థానిక ప్రజలే విస్తుపోతున్నారు. ప్రతిరోజు అంగన్‌వాడీ ఆయా మాత్రమే పాఠశాలకు హాజరై పిల్లల బాగోగులు చూస్తూ, గర్భిణీ లకు, బాలింతలకు పౌష్టికహారం అందజేస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. ఇంత జరుగుతున్నా అంగన్‌వాడీ టీచర్ మాత్రం పాఠశాలకు హాజరు కావ డంలేదని , ఆమె సంబంధిత

## అంకిత భావంతో

# విధుల నిర్వహణ

**ప్రజలకు పోలీస్‌లు ప్రాణవాయువులా పనిచేయాలి**

**పోలీసుశాఖకు మంచి పేరు తేవాలి:రాచకొండ సిపి సుధీర్ బాబు**



**ప్రజాపక్షం /నల్లగొండ :** పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్ష ణతో విధు లు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురా వాలని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు.నల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో తొ మ్మిది నెలల బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ సంగారెడ్డి,వికారాబాద్,కామా రెడ్డి,నారాయణపేట,నిర్మల్ జిల్లాలకు చెందిన 265 మంది ఏ.ఆర్ ట్రైనీ కానిస్టే బుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ కి ముఖ్యతి దిగా సిపి సుధీర్ బాబు ,సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్, నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ లు హాజరైనారు. సిపి మాట్లాడుతూ 9 నెలలు ఎంతో క్రమశిక్ష ణ తో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టే బుల్‌కు అభినందనలు తెలియజేస్తూ ఇక్కడ మంచి ఆక్సిజన్ పొందుతూ శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇకనుంచి నూతన ఉత్సా హంతో ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువు లాగా పనిచేయా లన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగాఉన్నపుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అ న్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. అనంతరం శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ అల్ రౌండర్ జె.అనిల్,బెస్ట్ ఇండోర్ ఆర్.మహేష్,బెస్ట్ ఔట్ డోర్ ముజి బుద్దిన్,బెస్ట్ ఫైరర్ టీ. ప్రశాంత్, పరేడ్ కమం డర్ నరేష్ గార్లకు అవార్డులు అందజే శారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి డిటిసి రమేష్,అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ రాములు నాయక్, డిటిసి డిఎస్‌పి విఠల్ రెడ్డి,నల్లగొండ డిఎస్‌పి శివ రాం రెడ్డి,ఏఆర్ డిఎస్‌పి శ్రీనివాస్,సిఐలు డానియల్ రాజశే ఖర్ రెడ్డి,రాజు ఆర్.ఐలు హరిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ డిఇఒ భిక్షపతి ‘లీలలు’

**భార్య ఉండగానే మరో మహిళతో వివాహేతర సంబంధం**

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి భార్య ఉండగానే మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఘటన పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. జిల్లా పరిధిలో ప్రియురాలితో ఉండగా మొదటి భార్య మాధవి నల్లగొండలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కొంత కాలం గా భార్య భర్తల విడాకుల కేసుకోర్టులో నడు స్తున్న మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుం డానే ప్రియురాలిని పెళ్లి చేసు కోవడంపై మాదవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కా లంగా వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా వ్యవ హరిస్తున్న డిఈఓ భిక్ష పతిమహిళా ఉపా ధ్యాయులపై లైంగిక వేధింపులకు పాల్పడు తున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తాయి. తనకు లొంగకుంటే వేధింపులకు గురిచేసి సస్పెండ్ చేస్తారనేది భిక్షపతిపై గతంలో పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకు బడితో నల్లగొండడలో ఏళ్లుగా తిష్టవేసిన భిక్షపతి వ్యవహారంపై మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి

# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాల లేమి

- ధాన్యం ఆరబోతకు రోడ్లే దిక్కు!
- పేరుకే కొనుగోలు కేంద్రాలు
- సౌకర్యాలు లేక తప్పని తిప్పలు



**ప్రజాపక్షం/హాలియా :** ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంటను అమ్ముకునేం దుకు రైతులు పడుతున్న పాట్లు అన్ని ఇన్ని కావు. రై తులకు మద్దతు ధరకల్పించే ఉద్దే శంతో ఏ ర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యాలు లేక రైతులు ధాన్యం ఆరబోతకు రోడ్లపైకి వెళ్లారు. దీనివ లన జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరగడంతో రోడ్లపై ఉన్న ధాన్యాన్ని తప్పించే ప్రయత్నంలో బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపేట వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు లేక రైతులు నానా అవ స్థలు పడుతున్నారు. కోసిన దాన్యం లో తేమ శాతం అధికంగా ఉండడంతో ఆ ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు ఆ కొనుగోలు కేం ద్రంలో స్థలం లేక రైతులు జాతీయ రహదా రిపై ధాన్యాన్ని ఆరబోసుకోవాల్సిన దుస్థితి ఏ ర్పడింది.వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయి. గతవా రం ఈప్రాంతానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా ంటి కొనుగోలు కేంద్రాలలో రైతు లు ధాన్యాన్ని ఎలా అమ్ముకుంటారు ఇక్కడ సౌక ర్యాలు ఎక్కడ కల్పించారు అంటూ సంబం ధిత అధికారులను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద చేపట్టా ల్సిన కనీస సౌకర్యాలకు నిధులు మంజూరు చేస్తున్న ప్పటికీ అధికారులు అవేవీ కల్పించగా రైతులను ఇబ్బ ందులకు గురి చేస్తున్నారు. ధాన్యంలో ఉన్న తేమ శాతాన్ని పరీక్షించే యంత్రాలు కూడా ఈ కేంద్రంలో సక్రమంగా పనిచేయక రైతులు దాన్ని అరబోతలో నానా ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుం ది. వారం రోజులు ధాన్యాన్ని ఆరబోసిన తేమశాతం రాకపోవడంపై రైతులు సం బంధిత అధికా రులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఉన్నతా ధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి దాన్యంలో ఉన్న తేమను కొలిచే యంత్రాలను సరిచేసి ఈ కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఎస్ఐను సన్మానించిన హన్యానాయక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లోకేష్‌కుమార్‌ను ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యానాయక్ బుధవారం ఆశ్రమ చిన్నా రులతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ చిన్నారుల బాగో గులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆశ్రమ చిన్నారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ రవీంద్ర కుమార్



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పిఏ పల్లి మండలం కోదండపురం గ్రామంలో జరిగిన వివాహ వేడు కల లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూ తన వదువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పిఏ పల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,మండల నాయకుడు మద సుధాకర్ గౌడ్,బోడ్డుపల్లి మహేందర్,రాయినబోయిన శ్రీను, ఏలేటి నరసింహ,ఆర్ విటి పాల్గొన్నారు.

## తొలి ప్రాధాన్యత దళితులకే ఇవ్వాలి



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాద్యనత దళితులకు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరికవిజయ్ కుమార్ అన్నారు. దళితవాడలో సిసి రోడ్ల అభివృద్ధి ని తక్ష ణమే అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలం అంగడిపేట ఎక్స్ రోడ్ లో కెవిపిఎస్ మండలకమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు నేటికీ ఆరు గ్యారెం టీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మండల అధ్యక్షుడు మండల రాజశే ఖర్,కొలుకులపల్లి వెంకటయ్య,అంతటి సీనయ్య, మారుపాక కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవరుచుకోవాలి





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని అలవరుచుకోని శాస్త్ర వేత్తలుగా ఎదగా లని ఎంఈవో బాలాజీనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బకల్‌వాడి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పరీక్షను ఆయన ప్రారం భించి మాట్లాడారు. విద్యార్థులో శాస్త్రీయ దృక్పదాన్ని అలవ రిచేందుక కృషి చేస్తున్న జేవీవీ సేవలను ఆయన అభి నందించారు. విద్యార్థులకు ఆధునీక శాస్త్ర అంశా లను పరిచయం చేసేందుకు చెకుముకి పరీక్షలు దోహదం చేస్తాయన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమెంటోలు అందచేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఈనెల 28న జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షకు హాజరు కావాలన్నారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, గణేష్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, రమణా రెడ్డి, కోటయ్య, గుడిపాటి కోటయ్య, ఉస్మాన్‌అలీ, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్, కర్నాటి శ్రీను, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి ప్రభాకర్, మక్లా, నల్లమేకల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెకుముకిలో శాస్త్ర పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి పరీక్షలో పట్టణంలోని శాస్త్ర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి సాధించినట్లు కరస్పాండెంట్ పి.శ్రీధర్ రెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు పవన్‌సాయి, మన్విత, జువేరియానాజ్‌లను పాఠశా ల ఛైర్మన్ ఎం.చంద్రశేఖర్, కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి లు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బ ంది శిల్ప, శేషగిరి, జానకిరాములు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే విజ్ఞాన వెలుగులు



**ప్రజాపక్షం/చింతపల్లి :** సైన్స్ ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకొని అత్యున్నత స్థానానికి ఎదగాలని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కుర్మేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎంఇఓ అంజయ్య, చింతపల్లి ఉన్నత పాఠశాల ప్రధానొపాధ్యాయులు లక్ష్మి చెకుముఖి టాలెంట్ పరీక్ష పత్రాలను ఆవిష్కరించి పరీక్షను నిర్వహించడం జరిగింది. సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన కల్పించుకొని మూఢనమ్మకాలను విడనాడాలన్నారు. చెకుముఖి పరీక్ష ఫలితాలలో శాంతినికేతన్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కన్వీనర్ నల్ల నర్సింహ్మా, సుందరయ్య, కృష్ణారెడ్డి, అనంత్‌రెడ్డి, కిషన్‌లాల్, యాదగిరి, నారాయణ, ఆనంద్‌బాబు, వేణు, ఉషారాణి, చందులాల్, అమీర్, అలీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు కొనసాగిన విహెచ్‌పిఎస్ రిలే దీక్షలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇస్తున్న రూ 4వేలు పింఛన్ నుండి రూ. 6వేలు కు ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని వాత్యల్య సొసైటీ అధ్యక్షులు కంచర్ల అం జిరెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం విహెచ్‌పిఎస్ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువా రం చేపట్టిన నాలుగవ రోజు రిలే నిరాహార దీక్షలో నకేరెకల్ నియోజకవర్గం వికలాంగులు పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,నల్లగొండ నియోజక వర్గం ఇంచార్జ్ కొత్త వెంకన్న మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అం దులో వికలాంగులను విస్మరిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళాకు మాదిరిగా వికలాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నడుస్తున్న సిటీ మెట్రో రైల్లో కూడా ఉచిత సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు కూడా వికలాంగులకు ఐదు శాతం కోట ఇవ్వాలని కోరారు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వికలాంగులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయడా నికి వికలాంగులు అధిక సంఖ్యలో రావాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్య క్షురాలు రెడ్డిమాస్ ఇందిర చౌదరి, చైతన్య రెడ్డి, ఎరుకల రామేశ్వరి, తాగుళ్ళ వెంకన్న, పరమేష్, బండారు రాములు,బంటిపాక వెంకన్న,ఇంద్రకాంటి నాగేష్,జిల్లా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్థానంలో వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/శాలిగౌరారం :** జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వ ర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టులో వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు పి.పవిత్ర, హే మలత,కె హిమవర్షిని మండల స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ కె కృష్ణమోహన్ తెలియజేశారు.

## వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** వికలాంగుల సంక్షేమం కోసం పాలకులు వికలాం గుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయా లని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ సభ్యులు విజయరావు, జిల్లా అధ్యక్షులు చింత సతీష్‌లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న వికలాంగుల రిలే నిరాహర దీక్షకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. వికలా ంగులకు ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఇవ్వాలన్నారు. వికలాంగులు ఎదుర్కొం టున్న సమస్యలను పరి ష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంఘాల నాయ కులు షెక్ నయీం, నాగేశ్వర్ రావు, పేరెల్లి బాబు, ఎండి జహీర్ బాబా, సాంబయ్య,ఎల్లయ్య మాదిగ, వెంకన్న, దున్న కార్తీక్, అరు ణ, వీరస్వామి, చంద్రయ్య, నారాయణమ్మ, రమణ పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభు త్వం అధికారి కంగా నిర్వహించాలని ఫాస్ట ర్స్ అసోసియేష్ జిల్లా అధ్య క్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం నియోజకవర్గానికి ప్రేమ విందు నిర్వహి ంచేందుకు రూ. 2లక్షలతో పాటు వెయ్యి జతల వస్త్రాలను అందిం చిందని ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా ఆ ఆనవాయితినీ కొనసాగి ంచాలని కోరారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక బడ్జెట్ కేటాయించాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూఫ్2 సర్వీసెస్ రెండు ఫ్రీ మాక్ టెస్టుల నిర్వహణకు జిల్లాలోని ముస్లిం, క్రిస్టి యన్, సిక్కులు, జైనులు, బౌద్దులు, పాలసీయ యువత నుండి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె జగదీష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మాక్ టెస్టులు డిసెంబర్ 2,3,9,10 తేదీల్లో ఉదయం 10:30 నిమిషాల నుండి సాయంత్రం4:30 నిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. పూర్తి వివరాల కోసం 9247720650, 9492611057 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒక యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారము మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి గ్యార నరసింహ(27) అక్కడి అక్కడే మృతిచెందగా ఏర్పుల శివకు తీవ్ర గాయాలయ్యాయి. మాడుగుల మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన మృతుడు గ్యార నరసింహ, స్నేహితుడు ఏర్పుల శివతో కలిసి మాల్ నుండి మర్రిగూడకు బంధువుల ఇంటికి వస్తుండగా గురువారం రాత్రి తిరుగండ్లపల్లి గుట్ట దగ్గ ర మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో గ్యార నరసింహ అక్కడికక్కడే మృతిచెందగా ఏర్పుల శివకు తీవ్ర గాయాలయ్యాయి, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కృష్ణారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు.



పోస్టుమార్టం నిమిత్తము దేవర కొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## పిచ్చమ్మ మరణం వ్య.కా.సంకు తీరని లోటు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నిమ్మ పిచ్చమ్మ మరణం వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో పిచ్చమ్మ సంతాపసభకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీ, ఉపాధి పోరాటాల్లో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గంగరాజు, నాగయ్య, రవి, వెంకన్న, కృష్ణ, నాగిరెడ్డి, భిక్షం, నరేష్ పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షుడిగా నాగయ్య





**ప్రజాపక్షం/చిట్యాల :** తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) నల్లగొండ జిల్లా చిట్యాల మండల నూతన కార్యవర్గాన్ని గురువారం రోజున జరిగిన మండల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఏశమల్ల నాగయ్య, గడగోజు సతీష్‌లు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య, ఎం జానకి, కోశాధికారిగా తోట చంద్రశేఖర్, కార్యదర్శులుగా డి శ్రీరాములు, ఎన్ శ్రీధర్, బి రామ్మోహన్, పి శ్రీనివాసులు, ఆర్ రఘులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు అకాడమిక్ కన్వీనర్‌గా పగిడిపాటి నర్సింహ్మా, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఉపాధ్యక్షురాలు బదుగు అరుణలు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్ధన్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఎమ్మె ల్యే వేముల వీరేశం మర్యాదపూర్వగా కలిశారు. ఇటీవల వలిగొండ, రామ న్నపేట మార్కెట్ వైస్ ఛైర్మన్ నియామకం అయినందున మంత్రిని ఆయన కలిశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సరిగిరెడ్డి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐఎఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఈనెల 30న వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, తొగటి మురళిలు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో బార్ అసోసియేషన్ హాల్ లో రాష్ట్ర మహాసభల గోడపత్రికను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలోని న్యాయవాదుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐఎఎస్ కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజలకు చట్టాలు, హక్కులు అమలు నిరంతరం పని చేస్తామన్నారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, హౌజింగ్ స్కిం, వృద్ధాప్యంలో ఉన్న సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి సాధనకు తమ సంఘం పని చేస్తుందన్నారు. వృత్తిలో ఎదురువతున్న సవాళ్లు, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన చట్టాలపై అవగాహన సదస్సును రాష్ట్ర మహాసభల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ గౌరవ అధ్యక్షులు నాతి సవీందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి సత్యానారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దప్పు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు భిక్షమయ్య గౌడ్, వివి రావు, వేణుగోపాల్ రావు, పెండెం వాణి, కంచర్ల సతీష్ కుమార్, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, వీరేష్ నాయక్, సందీప్, శ్రీనివాస్, అశోక్, మధు, రవి పాల్గొన్నారు.

## ప్రజా పాలన కళాయాత్ర



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మండల కేంద్రంతో పాటు తొండ, తాటిపాముల గ్రామాల్లో కళాయాత్ర నిర్వహించారు. కళాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం, యూనివర్సిటీ రెసిడెన్సీయల్ స్కూల్, రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళ శక్తి క్యాంటీన్స్, స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ, ఉపాధి కేంద్రాలతో పాటు సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కళాకారులు కళా రూపాల్లో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీలింసింగ్, మున్సిపల్ బిల్ కలెక్టర్లు ఎం రాములు, పరశురాములు, పి వెంకన్న, తొండ గ్రామ కార్యదర్శి రాజు, సాంస్కృతిక సారధి టీం లీడర్ సా యి, ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, ఉపేందర్, వేణు, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌పై అభిరుచి పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచిని పెం పొందించుకోవాలని మండల నోడల్ అధికార బీరెల్లి శ్రీనివాసరెడ్డి అ న్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముఖి ప్రతిభా పోటీలు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలకు విద్యార్థులు, ప్రజలు దూరంగా ఉండాలని, ని రూపితమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం జిల్లా స్థా యి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** మృతిని కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచి 40వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసిన సంఘటన గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో చోటు చేసుకుంది. గణపవరం గ్రామానికి చెందిన భూక్య శ్రీను కూలిపని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తెలిపారు. దీంతో శ్రీను కుటుంబం దీనస్థితిలో ఉండటంతో పదవ తరగతి చదువుతున్న చిన్ననాటి స్నేహితులు స్పందించి 40వేల రూపాయలను అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు ముడియాల నాగిరెడ్డి, కొప్పుల సాగర్‌రెడ్డి, సయ్యద్ మౌలానా, కందిబండ వెంకటేశ్వర్లు, లింగంపల్లి భిక్షం, కంది బ్రహ్మచారి, జంగం రామారావు, ఈర్ల భూపతిరెడ్డి, వట్టె నాగేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీను కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు.

## పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు



కోదాడ డిఎస్‌పి మట్టయ్య

**ప్రజాపక్షం/కోదాడ:** పశువులను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పీ మట్టయ్య, సిఐ రాములు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలని, దళారులను నమ్మి పశువులను విక్రయించవద్దని, దళారులు ఏమైనా ఇబ్బంది పెడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ పెంటయ్య, సిబ్బంది ఉన్నారు.

## భారతీయ జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** భారతీయ జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని తొండ గ్రామంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవర మల్లీశ్వరి మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం ప్రతి మహిళకి వర్తింప చేయాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయరన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృ తం చేస్తామని హెచ్చరించారు. సంఘం మండల కార్యదర్శి జంపాల స్వరూప, ఎల్లమ్మల గుట్టమ్మ, ఎస్‌కె షాహిదా పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/నూతనకల్:** 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి పూర్వ ప్రాథమిక విద్యను అం దించేలా చిన్నారుల తల్లిదండ్రులు కృషి చేయాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ మంజులత, పద్మలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో చిన్నారులకు ఏలాంటి వత్తిడి లేకుండా విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## చెకుముకి టాలెంట్ టెస్టు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, అభిరుచిని పెంపొందించడానికి చెకుముఖి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ మూఢ నమ్మకాలను వ్యతిరేకంగా సైన్స్‌ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అని అన్నారు. ఈ పోటీలు విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ టెస్టుకు 17 పాఠశాలల నుండి 51 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, చెకుముఖి పోటీల కన్వీనర్ ఎర్ర గోపయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** డిసెంబర్ 02 నుండి 04 వరకు మిర్యాలగూడలో జరగనున్న సిపిఐ(ఎం) నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మల్లేపల్లి మండల మూడవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు లక్ష్మీ నారాయణ, జిల్లా కమిటి సభ్యుడు కంబాల పల్లి ఆనంద్, మండల కార్యదర్శి రమావత్‌లక్ష్మ ణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** టీఎస్ యూటీఎఫ్ కొండమల్లేపల్లి మండల కమిటిని గురువారం ఎంఆర్‌సి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చేపూరి సంజీవ్‌కుమార్, ప్ర ధాన కార్యదర్శిగా జి. చిన ముత్యాలు, ఉపాధ్యక్షులుగా శ్రీదేవి, మధుసుధన్, కోశాధికారిగా దేవులయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కోడి నరేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బక్క శ్రీనివాస్‌చారిమాట్లాడుతూఉపాధ్యాయల సమస్యలపై యూటీఎఫ్‌రాజీలేనిపోరాటం చేస్తుందని అన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి రిమాండ్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** గురువారం తెల్లవారుజామున కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మారోజు కుమార్ తాగిన మైకంలో డయల్ 100కు అనవసరంగా 15సార్లు ఫోన్‌చేసి, తప్పుడు సమాచారం ఇచ్చి పోలీస్ కానిస్టేబుల్స్ మాజీద్, శేఖర్‌లను భూతులు తిట్టి వారి విధులకు ఆటంకం కలిగించాడు. కానిస్టేబుల్ మాజీద్ ఫిర్యాదు మేరకు కుమార్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. డయల్ 100ను దుర్వినియోగం చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

## ప్రయాణికుల ఆటో సీజ్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** నిబంధనలను అతిక్రమించి అధికంగా ప్రయాణికులను తీసుకొని వెళుతున్నఆటోని మండల కేంద్రంలోని చౌరస్తాలో గురువారం ఉదయం సీజ్‌చేసి, ఆటో డ్రైవర్ హనుమంతుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకుంటే అవాహనాలను, సీజ్ చేసికేసులునమోదుచేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

# సమగ్ర సర్వేకు వివరాలు తెలిపిన గుత్తా



**ప్రజాపక్షం/చిట్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర సర్వేకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం తన కుటుంబ వివరాలను అందజేశారు. అతనితో పాటు అతని కుమారుడు మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, సోదరుడు మాజీ డైరీ చైర్మన్ గుత్తా జితెందర్‌రెడ్డిలు కూడా తమ వివరాలను సర్వే అధికారులకు సమాచారాన్ని అందజేశారు. సర్వే ఎన్యుమరేటర్ అడిగిన అన్ని ప్రశ్నలకు వారు వివరంగా ఇచ్చిన సమాధానాలను సర్వే పత్రంలో పొందుపరిచారు. సర్వే నిర్వహించిన వారిలో తహసిల్దార్ జి కృష్ణ, ఎంపిడివో ఎస్ఆర్ జయలక్ష్మి, ఎన్యుమరేటర్ బొప్పాని యాదయ్య తదితరులున్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు : జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్



**ప్రజాపక్షం/చిట్యాల :** వరి కొయ్యలను కాల్చడం ద్వారా భూసారం తగ్గి పోతుందని, రైతులు ఎవరు కూడా ఈ పద్ధతికి స్వస్తి పలకాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రవణ్‌కుమార్ సూచించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో వరి కొయ్యలను కాల్చిన ప్రదేశాన్ని ఆయన గురువారం పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలను కాల్చడం ద్వారా భూమిలోని మిత్ర పురుగుల, వానపాములు, సూక్ష్మ జీవులు చనిపోవడం జరుగుతుందని, దీని కారణంగా సమతుల్యత దెబ్బతిని భూసారం పూర్తిగా తగ్గి తదుపరి వచ్చే పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. దీనికి బదులుగా వరి కొయ్యలను భూమిలో కలియ దున్నాలని సూచించారు. గ్రామంలోని పిఏసిఎస్‌ను సందర్శించి ఎరువుల లభ్యత గురించి వాకబు చేశారు. వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అనంతారం, పెద్దపడిశాల గ్రామాలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాలను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు నాగారపు రమేష్ మాట్లాడుతూ ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014లో ఆవిర్భించిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలను మెప్పించి మత్స్యకారుల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చిన సంఘం అని ఆయన అన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న ఉచిత చాప పిల్లలకు బదులుగా సొసైటి ఖాతాలలో నగదు జమచేయాలని అన్నార. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురవడం వలన మండలంలోని ఒక్క చెరువు కూడా నిండకపోవడంతో మత్స్యకారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఎన్నికల ముందు సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో డబుల్ బెడ్రూం, 50 ఏళ్లకే పెన్షన్, 18 సంవత్సరాలు నిండిన ప్రతి సభ్యునికి సభ్యత్వం కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కొలిపాక స్వామి,వెంకన్న, సోమయ్య, వెంకటయ్య, బిక్షపతి, రాముల, క్రాంతి, మల్లేష్, గిరి, రాఘవులు, సంతోష్, బాలనరసయ్య, యాదయ్య, భాస్కర్, శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకిలో ప్రతిభ చాటిన గాంధీజీ విద్యార్థులు



**ప్రజాపక్షం/చండూరు:** జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు 2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా ,విజ్ఞానం, వికాసం కోసం నిర్వహించే మండల స్థాయి టాలెంట్ పోటీ పరీక్షలలో చండూరు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా గాంధీజీ విద్యా సంస్థలకు చెందిన పందిరి శివప్రియ 10వ, శిరంశెట్టి అక్షర 9వ, ఎం.ఇందు 8వ తరగతికి చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటి మండలంలో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గురువారం విజేతలుగా నిలిచిన వారిని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అభినందించి జ్ఞాపికలను అందజేశారు. ఈనెల 28న జిల్లా కేంద్రం నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయిలో గాంధీజీ పాఠశాలకు కీర్తి ప్రతిష్టాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న , ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయకుమారి, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా సామాజిక సర్వే



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఇటీవల గ్రామాల్లో ప్రజలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేసేందుకు డేటా ఎంట్రీ ఆప రేటర్లకు తహశీల్దార్ అంబటి ఆంజనేయులు అవగాహన కల్పించారు. ప్రజల వివరాలు పక్కాగా డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లకు సూచించారు. డేటా ఎంట్రీ చేసేందుకు అవగాహన కల్గిన వారు తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆర్ఐలు శ్యాంనాయక్, నర్సింహా, ఆపరేటర్లు లోకేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతి ప్రదానం



**ప్రజాపక్షం/చిట్యాల :** విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవ ర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి పానుగోతు సైదానాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నాడు జన విజాన వేదిక వారు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానో త్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మట్లాడుతూ ప్రపంచం సాంకేతికతతో ముందుకు సాగుతుందని, దానిని పుణికి పుచ్చుకునేందుకు కృషి చేయాలని సూచి ంచారు. ప్రగతి కోసం సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని సైదానా యక్ అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజాన వేదిక మండల కన్వీనర్ దాసరి శ్రీరాములు, వేదిక పూర్వ జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడాల గోవర్ధన్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, గుత్తా రాంమ్మోహన్, పెద్ది నరేందర్, గట్టు అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## 2న మిర్యాలగూడలో బహిరంగ సభ



**ప్రజాపక్షం/చిట్యాల :** సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాల గూడలో జరిగే బహిరంగ సభను పార్టీ శ్రేణులు, అభిమానులు విజ యవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి కోరారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో గురువారం జరిగిన మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సొరంగ మార్గం , డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరమని అన్నారు. రైతాంగానికి ఉపయోగపడే అన్ని పథకాలను ప్రభుత్వాలు పూర్తి చేయాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, నాయకులు కత్తుల లింగస్వామి, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజునర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/చిట్యాల :** అన్నార్థుల ఆకలిని తీర్చుతూ సమాజ సేవకు పరితపిస్తున్న నల్ల గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల మహేష్ యాదవ్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత కూనూరు సంజయ్ దాస్ గురువారం అభినందించారు. మానవసేవే మాధవ సేవ అనే నానుడిని అలవర్చుకుని జాతీయ రహదారి, ఇతర ప్రాంతాలలో మానసిక పరిస్థితి బాగాలేని వారికి తనదైన శైలిలో సేవలను అందిస్తున్న మహేష్‌ను సంజయ్‌దాస్ శాలువాతో సన్మానించి, మెమొంటోను అందజేశారు. రూ. 2వేల నగదును కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిట్ సొల్యూషన్ డైరెక్టర్ గంజి శ్రీరామ్, యువకులు తెలుసూరి మహేష్, కూరుపటి చంటి పాల్గొన్నారు.

## స్మారక స్థూపం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చేరాల నరసింహా స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇటీవల మృతి చెందిన ఆయన సేవలు మరువరానివని గుర్తు చేస్తూ బావి భారత సమాజానికి ఆయన కీర్తి ప్రతిష్టలు తెలియచెప్పాలని ఉద్దేశంతో స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసినట్లు గురువారం సిపిఐ పార్టీ మాజీ కార్యదర్శి పబ్బు యాదయ్య కార్యవర్గ సభ్యులు తెలిపారు. మృతుడి దశదినకర్మలో పాల్గొన్న వారు ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. రైతు సంఘం సీనియర్ నాయకులు సుర్కంటి సాయిరెడ్డి, మాజీ మండల కార్యదర్శి భీమగాని నరసింహ, మండల కార్యదర్శి గోడళ్ళ భూషణ్, సహాయ కార్యదర్శి ముసునూరి రాములు, మండల కౌన్సిల్ సభ్యులు సంగెం గణేష్, వల్లందాసు సోమయ్య, గుర్రు బాలయ్య, కంటే శ్రీశైలం, లింగాల బాలయ్య, కంసాని యాదగిరి, చింతకుంట్ల బుచ్చిరెడ్డి, నూనె సాయిలు, కన్నమోని శేఖర్, చేరాల నరసింహ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# రైతుల పట్ల బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండల రైతుల పట్ల బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం తగదని లావణ్య పట్ట భూమికి బ్యాంక్‌లో రుణాలు అందించాలని చందంపేట మం డల బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జర్పుల లోక్యనాయక్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ లావణ్య పట్టా భూమికి బ్యాంక్ రుణాలు అందించే విధంగా చూడాలని మండలంలో ఉన్న యూనియన్ బ్యాంక్‌లో కొంత మంది రైతులు గతంలో లోన్ తీసుకోవడం జరిగిందని, అచ్చందపేట పట్టీలు సర్వీస్ ఏరియా కాదు అని అక్కడ మండల బ్యాంక్ మేనేజర్ తెలియజేయడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన అన్నారు. గతంలో ఇక్కడ అన్ని గ్రామాల రైతులు యూనియన్ బ్యాంక్‌లో రుణాలు తీసుకున్నారని ప్రతి ఒక్క రైతులకు రుణాలు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/ నాంపల్లి :** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ధర్మ సమా జ్ పార్టీ మండల అధ్యక్షులు ఇరిగి సుధాకర్ మహారాజ్ అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ దేవాసింకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వినర్ గిరి మహారాజ్, మండల ఉపాధ్యక్షులు చిరంజీవి మహారాజ్, గిరి రావణ్, ప్రధాన కార్యదర్శులు సురేష్ మహారాజ్,నరేందర్ మహారాజ్, కార్యదర్శులు రమేష్ మహారాజ్, శివన్ మహారాజ్ పండు మహారాజ్, శ్రీను మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీల ఆటో బోల్తా..

## ఐదుగురికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/ నాంపల్లి :** మండల పరిధిలోని గట్ల మల్లేపల్లి గ్రామ శివారులో కూలీల ఆటో బో ల్తా పడి కూలీలకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పీఏపల్లి మండలం గణపురం గ్రామానికి చెందిన 15 మంది కూలీలు నాంపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు వద్దకు పత్తి తీయడానికి కూలీలుగా వచ్చి సాయంత్రం ఆటోలో తిరిగి వెళుతుండగా గట్ల మల్లేపల్లి గ్రామ శివారులో రోడ్డు మూలమలుపు వద్ద అదుపుతప్పి పల్టికొట్టడంతో ఐదుగురికి తీవ్రగాయాలు మరో పది మందికి అయ్యాయని తెలిపారు. అక్కడే ఉన్న కొంతమంది అంబులెన్స్ కు సమాచారం అందించి ఆటోలో ఉన్న వారందరిని దేవరకొండలోనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వలిగొండ :** ప్రపంచ మత్స్య సంపద దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల రాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన తెలిపారు. అంతకు ముందు గ్రామంలో ముదిరాజ్‌లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నిమ్మల సురేష్, గణబోయిన మల్లేశం, మంత్రి కాశయ్య, బత్తెపు శ్రీను, నిమ్మల అశోక్, మారబోయిన శంకరయ్య, దుడ్డు చంద్రం, పిట్టల లక్ష్మ య్య, బుంగమట్ల రాములు, మారబోయిన అంజయ్య, చెవ్వ చెన్నయ్య, దాసబోయిన పెద్దులు, బొల్లెబోయిన మధు, దుడ్డు గణేష్, దుడ్డు నవీన్, బుంగపట్ల వెంకట్, సూరబోయిన దయాకర్, బత్తెపు శేఖర్, మారబోయిన పరశురాములు, నిమ్మల శేఖర్, దుడ్డు ఆంజనేయులు, చెవ్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పశువులపై వీధి కుక్కలు దాడి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పురపాలక కేంద్రంలోని వెంకటరమణ కాలనీకి చెందిన బాత్క పర్వతాలు పశువుల దొడ్డిలో గురువారం దొడ్డిలోకి ఎగబడి వీధి కుక్కలు మూడు నెలల పశువుల దూడను కిరాతకంగా చంపాయి. ఉదయాన్నే పాలు పితకడానికి వచ్చిన పర్వతాలు కుక్కల శబ్దం వినిపించడంతో దొడ్డిలోకి వెళ్ళగా అరుస్తూ దూడను పీక్కు తింటున్న దృశ్యం కనిపించాయి. వాటిని కొట్టడానికి ప్రయత్నించగా కుక్కలు అతనిపై దాడికి దిగడంతో పెద్ద కేకలు వేయడంతో పారిపోయి ప్రమాదం తప్పింది. ఈ నేపథ్యంలో పురపాలక కేంద్రంలో కుక్కల బెడదను పరిష్కరించాలని పలువురు కోరారు. గతంలో ఎన్ని వార్త కథనాలు రాసినా కూడా అధికారుల స్పందన కరువైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల పై కుక్కలు దాడి సమర్థించినా అధికారులు ఒకవేళ మనుషుల పైన దాడి చేసి మరణిస్తే దానికి బాధ్యులు ఎవరు అనేది అందరిలో మెదిలే ప్రశ్న. కనీస బాధ్యత విస్మరించారా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# రవాణాకు ఆటంకం కల్గించే డ్రైనేజీ నిర్మాణాన్ని నిలిపి వేయాలి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నిత్యం వాహనాలు, ప్రయాణికులు తిరిగే రోడ్డు కు ఆనుకుని,ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తూ 1 వ వార్డ్ లో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని నార్కట్ పల్లి పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మసీదు వెనుక భాగంలో మాంద్ర గ్రామానికి వెళ్లే దారికి ఇబ్బంది కలిగే విధంగా మోరీనిర్మానాన్ని చేపడుతున్నారని గతంలో ఉన్న మోరీ స్థానంలో కాకుండా సుమారు 6ఫీట్ల దూరం జరిగి దారివైపు నిర్మించడం వల్ల మాంద్ర, చౌటబావి, తదితర గ్రామాలకు వెళ్లే వాహనాలకు మళ్లడానికి ఇబ్బంది అవుతుందని గతంలో పలుమార్లు లారీలు మోరిలో దిగబడిన సందర్భాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పూర్వం మోరీ ఉన్న స్థలంలోనే నూతనమోరి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన సెప్టిక్ ట్యాంకులను తొలగించి మోరీ నిర్మాణం చేపట్టాలన్నారు. పాతమోరి స్థానంలోనే కొత్త మోరీ నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వాధికారులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలంటూ పంచాయతీ కార్యదర్శి కి, స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. అధికారులు తక్షణమే స్పందించకుంటే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ఆ సమితి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెడబోయిన శ్రీనివాస్, నోముల నాగరాజు, కన్నెబోయిన నరసింహ, నడింపల్లి శ్రవణ్, మునుకుంట్ల గణేష్, పాలకూరి రమేష్, వడ్డేగోని రామలింగం, అనంతుల నాగరాజు, ఉంద్రాతి అంజి తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** 28 న జిల్లా స్థాయిలో నిర్వహించే జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు మండల స్థాయిలో స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులకు యూటిఎఫ్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పరీక్ష నిర్వహించారు. గురువారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఇంగ్లీష్ మీడియం విభాగం నుండి ప్రభుత్వ పాఠశాల తరపున పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనారు. అదే విధంగా ప్రైవేట్ పాఠశాల నుండి శ్రీ చేతన హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికై నారు. తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మనబోలు విద్యార్థులు ఎంపిక కావడం జరిగినది. ఎంపిక కాబడిన స్కూల్ విద్యార్థులు నల్గొండలో నవంబర్ 28 న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, నార్కట్పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు రాములు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విజయపాల్, సైదయ్య, కృష్ణ, మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/గుండాల :** బుధవారం వరంగల్ లో ప్రజాపాలన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పింగలి విజయ్‌భాస్కర్‌రెడ్డి, నిమ్మల అవినాష్‌రెడ్డి, బిజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి వివా కర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సోమరాజు, కిసాన్‌మోర్చా అధ్యక్షులు శ్రీను, సినియర్ నాయకులు యాదగిరి, నాగిరెడ్డి, వజీర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత శాతం పెంచాలి

## -మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యత, హాస్టల్లో రేషన్ సరుకులు, కూరగాయల నాణ్యతను మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా టీచర్స్‌తో సమావేశమైన ఆయన పదవతరగతి, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులతో సమావేశమై సిలబస్, ప్రాక్టికల్స్, స్టడీ అవర్స్ మొదలగు విషయాలు చర్చించి విద్యలో మంచి ప్రతిభ కనబర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ మంజరి, రవికుమార్, రాము, ప్రిన్సిపల్ శోభా రాణి, ఉపాధ్యాయులు మహేష్, నవీన్, సునీత, సత్యా సిద్ధార్థ ని, కార్తీక్, చంద్రారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, కార్యదర్శి వి.మాధవిలత పత్రికా ప్రకటన జారీచేస్తూ డిసెంబర్ 14వ తేది రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణంలో నిర్వహించబడుతుందని, ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు బకాయిల చెల్లింపులు, ట్రాఫిక్ కేసులు ఇవే కాకుండా టెలిఫోన్, బ్యాంక్‌లకు సంబంధించిప్రిలిటిగేషన్ కేసులును కూడా పరిష్కరింప బడుతాయని తెలిపారు. ఇట్టి అవకాశన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వేముల వీరేశంకు హోంమంత్రి పదవీ కేటాయించాలి



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కీ తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చెర్కుపల్లి శాంతి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తూ, కరోనా సమయంలో అండగా నిలిచి సమస్యలపై 24 గంటలు పని చేసే వ్యక్తి వేముల వీరేశం అన్నారు. శాశనసభ ఎన్నికలలో తెలంగాణలో అత్యధిక 2వ స్థానంలో గెలిచిన వ్యక్తి గా చరిత్ర సృష్టించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ని స్థానిక ఎన్జీ కళాశాల మైదానంలో 23న శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో జరిగే జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని మాదిగ మేధావులు మేధావులు, ఉద్యోగులు , వివిధ సంఘాల నాయకులు, మహిళలు విద్యార్థులు పాల్గొన్నాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చైర్మన్ వైఖరి పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఛైర్మన్ వైఖరి నిరసిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్లు బహిష్కరించి నిరసన తెలిపారు. తొలుత స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్లు ర్యాలీగా ప్లకార్డులతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకోని సమావేశ మందిరంలో నిరసన తెలిపి, కార్యాలయం ద్వారం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మున్సిపల్ ఛైర్మన్ గత 15 సంవత్సరాలుగా మున్సిపల్ ఖజానా దోచుకోని ఎన్నో అవినీతి పనులు చేసి ఈ రోజు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. దొంగనే దొంగ దొంగ అని అరవడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ కట్టడాలకు పాల్పడుతూ టీఎస్ పాస్ అనుమతులు ఉన్నా వాటికి కూడా అవినీతికి పాల్పడిన తానే గత కొన్ని సంవత్సరాలుగా కమీషన్లు తింటూ ఇప్పుడు ఆర్టీఏ ద్వారా సమాచారం కోరుతూ లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కండువా మార్చి మరల దోచుకోవడానికి చూస్తున్న ఛైర్మన్‌కు కాంగ్రెస్ పార్టీ బహిష్కరించడంతో కొత్త డ్రామాని తెరపైకి తెచ్చి ప్రజలను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఛైర్మన్ కమీషన్లు కావాలన్న ప్రతిసారి ఇలా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో టెండర్స్ అంటూ షాప్స్ వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి డబ్బులు వసూలు చేయడం ఛైర్మన్‌కు ఎన్నో సంవత్సరాల నుంచి అనుభవం ఉందని అన్నారు. అవినీతి పరులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం, యూత్ కాంగ్రెస్ నాయకుడు అజారుద్దీన్, కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డి.శేఖర్‌రెడ్డి, రవినాయక్, యాదగిరిరెడ్డి, గంధం రామకృష్ణ, ఎస్‌కె.జావిద్, కొమ్మనబోయిన నాగలక్ష్మి , పందిరి అనిత, శాగ జయలక్ష్మి , చంద్రకళ, నాయకులు అబ్దుల్లా, మోయిజ్, శరత్, చల్లా వెంకన్న, అమృతరెడ్డి, బాసాని గిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్** ముదిరాజులు ఆర్థికంగా, రా జకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం ముత్తిరెడ్డిగూ డెం గ్రామ అధ్యక్షులు జొరుక ఎల్లేష్ ముదిరాజ్, నాయకులు గుర్రాల రవి ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వ హించారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బిసిడిలో చేర్చడంతో వారు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడి అన్యాయానికి గురవుతున్నారన్నారు. వెంటనే బిసిడి నుండి బిసిఎలోకి మార్చాలని కోరారు. ముదిరాజ్ కులస్తులంతా ఆర్థికంగా రాజకీయంగా బలపడాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు అన్ని గ్రామాల్లో తమ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గుర్రాల కిష్టయ్య, గౌరవ అధ్యక్షులు గుర్రాల రామ కృష్ణ, గుర్రాల రవి, ఉపాధ్యక్షులు గుర్రాల పాండు, ప్రధాన కార్యదర్శి గంగరబోయిన రమేష్, యువజన విభాగం అధ్యక్షులు రాజబోయిన రంజిత్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గులాంరసూల్ ఆశయాలు సాధిద్దాం

## సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణ పురం :** మండలంలోని జనగాం గ్రామ సిపిఐ మాజీ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ గులాం రసూల్ తొమ్మిదవ వర్ధంతిని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.మండల కార్యదర్శి దుబ్బాకభాస్కర్ మాట్లాడుతూ ఆయన కలలుగన్న సమ సమాజం కోసం యువతి యువకులు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని మాట్లాడారు. ఆయన ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనే క ప్రజా పోరాటాలు నిర్వహించి పాలకుల అవినీతిని ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడని గుర్తు చేశారు.సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య, గ్రామ శాఖ కార్యదర్శి కప్పల నరసింహ, బైకని రాజు, మంచాల సైదులు, రెహమాన్, కొండూరు స్వామి, కొండూరు విప్లవ్, గీత సంఘం సొసైటీ అధ్యక్షుడు నాతి కృష్ణయ్య, సిపిఐ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేతనాలు ఇవ్వకపోతే వాటర్ సర్వీస్ నిలిపివేస్తాం

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** మిషన్ భగీరథ కార్మికులకు గత ఐదు నెల ల నుంచి జీతాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వేతనాలు ఇవ్వాలని మిషన్ భగీరథ కార్మిక సంఘం అధ్యక్షులు బత్తుల వెంకటేశం,కార్యదర్శినిమ్మనగోటి శ్రీనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథలో జీవిపిఆర్,రాఘవ,మల్లారెడ్డి కార్మికులను నియమించి కాంట్రాక్టర్లుగా చేస్తున్నారు.కార్మికులకు నెలవారీ వేతనాలు ఇవ్వకపోవడంతో సంబంధించి మిషన్‌భగీరథ అధికారుల దృష్టి కి తీసు కువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.గత 14 సంవత్సరాల నుంచి పని చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు అతి తక్కువ జీ తాలు చెల్లిస్తూ వారికి నెలల తరబడి జీవితాలు ఇవ్వకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని లేని ఎడల జిల్లా మొత్తం వాటర్ సర్వీస్ నిలిపివేస్తామని హెచ్చరించారు.

# కనపడని అంగన్‌వాడీ టీచర్

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు సమాచారం తెలపకుండా సోంత నిర్ణయం మేరకు విధులకు హాజరుకాకుండా, అంగన్‌వాడీ సెంటర్‌ను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాను అంగన్‌వాడీ టీచర్‌గా చేరిన నాటి నుండే ఇదే తంతుగా నిర్లక్ష్య వైఖరిని కనపరుస్తుందని అధికారులను సైతం లెక్కచేయకుండా సెలవులో ఉ ంటూ పసి పిల్లలను పాఠశాలకే పరిమితం చేస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ప్రజలపై ఆమె దురుసుగా మాట్లాడుతూ మీరు ఏమీ చేసుకుంటారో చేసుకొండి నాపై కంప్లెంట్ చేస్తే మీ సంగతి చూస్తా నంటూ పలువురిని బెదిరిస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిడిపివో వివరణ: ఇదే విషయమై సిడిపివో అధికారిణి వివరణ అడగ్గా ఆమె స్పందిస్తూ ఆ గ్రామ అంగన్‌వాడీ టీచర్ విధులకు హాజరుకావడంలేదని తమకు సమాచారం అందిందని, ఈ విషయంలో ఆమెను రెండు,మూడు సార్లు హెచ్చరించామని, వెంటనే విధులకు హాజరుకావాలని సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఐనా ఇంత వరకు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరుకావడంలేదని తెలిపారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రి ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్‌వో కోటా చలం గురు వారం అకస్మికంగా తనిఖీ చేశారు. శిధిలావస్థలో ఉన్న ఆర్‌ఎంపి భవనాన్ని కూల్చి నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించాలని పలు పత్రిక కథనాలలో రావడంతో స్పందించిన ఆయన మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. అర్అండ్‌బి ఎఇ, ఇంజనీర్‌తో మాట్లాడి వెంటనే భవనాన్ని కూల్చివేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడానికి అనుమతి కోరుతూ కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో రమేష్‌దీన్‌దయాల్, ప్రాథమిక వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి చీమల కొండూరు గ్రామం వద్ద బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం శ్రీనివాస్ భువనగిరి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ మాజీ జిలుగు కవిత సతీష్ పవన్, ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, గ్రామ ఉపసర్పంచ్ మాజీ పల్లెర్ల నరసింహ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, మండల నాయకులు బోడ పెంటయ్య, బీస కృష్ణమూర్తి గౌడ్, నాగయ్య, మంగ కురుమయ్య, శ్రీశైలం, పరశురాములు, నవీన్, శేఖర్, కుమ్మరి, ఎల్లయ్య, వెంకటయ్య, శ్రీరాములు, స్వామి, బాలస్వామి, అంజయ్య, నర్సింగరావు, జాంగిర్, రవి, కృష్ణ, సురేష్, మల్లయ్య, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్, రాజు, కర్ణాకర్, మనోజ్, మల్లేష్, ఉదయ్, బన్నీ, ప్రసాద్, మహేష్, భాను, సోమశేఖర్, దీపక్, శివ, జమాల్, మహేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నారి కడప విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అక్రమంగా బెల్లం,పటికను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** నాటుసారాకు ఉపయోగించే బెల్లం, పటికను అక్రమంగా తరలి స్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం మాడ్గులపల్లి టోల్‌గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో అశోక్ లేలాండ్ ప్లస్ ట్రాటీ ఆటోలో దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామానికి చెందిన దేగల రమేష్, లొట్లపల్లి మహేష్ అనే వ్యక్తులు వాహనంలో నాటుసారాకు ఉపయోగించే సుమారు రూ.5.70లక్షల విలువైన 944 కిలోల బెల్లం, 120కిలోల పటికను అక్రమంగా తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన బెల్లం, పటికను, వాహనాన్ని స్వాదీనం చేసుకోని నిందితులు రమేష్, మహేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌లు పర్వీన్, లావణ్య, రాఘవేందర్ రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, ప్రభువరం, నరేష్‌లు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**ప్రజాపక్షం/యాదాద్రి:**విధుల పట్ల నిర్ల క్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అ న్నారు. గురువారం అమ్మా ఆదర్శ పాఠశాల పనులకు సంభందించి ఈఈలు, డిఈలు, ఏఈలతో టెలిఫోన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ప్రగతి ఉన్నటువంటి మండలాల ఏఈఈ మరియు డిఈఈలను మందలించారు. పనిప్రగతిలో విధుల పట్ల అలసత్వం వహించిన టి.శ్రీనివాస్ ఏఈ రాజపేటకి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అమ్మా ఆదర్శ పాఠశాల పనులు మ హిళా సంఘం సభ్యుల ద్వారా నిర్వహిస్తున్నందున వారికి తగు రీతిగా సూచనలు సలహాలు ఇచ్చి వారితో పని పూర్తి చేయి ంచి 28వ తేదీ వరకు 100 శాతం ఎం బిలు సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ రివ్యూ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ముగింపు దశకు సమగ్ర సర్వే

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వే పట్టణంలో ముగింపు దశకు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఎన్యూమరేటర్ల వద్ద వివరాలు నమోదు చేసుకొని వారు వార్డు అధికారికి వివరాలను తెలపాలని, లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కౌంటర్‌లో సంప్రదించాలని తెలిపారు. నేడు (శుక్రవారం) నుండిడేటాఎంట్రీ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 93913 26248ను సంప్రదించాలని కోరారు.